

హైదరాబాద్ వార్త

# వెంటాడుతున్న వ్యాధులు...



**ఎక్కువగా దగ్గు, గొంతు నొప్పి, జ్వరపీడితులు**
**పరీక్షల్లో నార్మల్ పరిస్థితి ఇబ్బందికరం**
**కొద్ది మందిలో తగ్గినట్లే తగ్గి మళ్లీ విజృంభణ**
**వాతావరణ కాలుష్యం గాలిలో తేమ వల్లే అంటున్న వైద్యులు**

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రెండు వారాలుగా ఒకటే దగ్గు... ఎన్ని మందులు వాడినా తగ్గం లేదు..కాసేపు ఉపశమనం వచ్చినట్లే వచ్చి మళ్ళీ వస్తుంది. ఇదీ ప్రస్తుతం గ్రేటర్‌లో అత్యధికులు అనుభవిస్తున్న సమస్య. దగ్గు గొంతి నొప్పి సమస్యతోపాటు జ్వరం కూడా వస్తుండటంతో అసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.వైద్యుల వద్దకు వెళితే టెస్టులమీద టెస్టులు చేస్తూ అంతా మామూలే అని తేల్చుతున్నారు. మరోవైపు జ్వరంతో బాధపడేవారు కూడా రోజుల తరబడి అస్వస్థతకు గురవుతున్నారు. చాలామంది జ్వరం,దగ్గు, గొంతినొప్పితో, ఆయాసం వంటి శ్వాసకోస వా ్యధులతో బాధపడుతున్నారు. ఈ వ్యాధులు యాంటీబయోటిక్ ్సకు త్వరగా లొంగడం లేదు. వారం, రెండువారాలపాటు మందులు వాడాల్సి వస్తుంది. సీజన్‌కు అనుగుణంగా వైరస్ మార్పులు చెందుతుండటం, ఎక్కువ సమయం ఇంట్లో గడపడటం, రోగనిరోధకశక్తి స్థాయి తగ్గడం వల్ల చాలామంది వైరస్ బారిన పడుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ కాలుష్యం కారణంగా వ్యాధులు ప్రభలుతున్నాయని వైద్యులు చెబుతన్నారు. గాలిలో తేమ వాతావరణ కాలుష్యం వల్ల గొంతులో మార్పులు చోటు చేసుకుంటున్నట్లు తెలుపుతున్నారు.

**ఇతర సమస్యలు కూడా...**

వైరల్ ఫీవర్స్‌తోపాటు ఇతర వైరస్, బాక్టీరియాల ద్వారా సంక్రమించే జబ్బులు నుంచి కోలు కునేందుకు ఎక్కువ రోజులు పడుతుంది. గతంలో రెండు రోజుల చికిత్స తీసుకున్న సమస్యకు ఇప్పుడు ఐదారు రోజుల వరకు చికిత్స తీసు కోవాల్సి వస్తుంది. ప్రస్తుతం వైరస్ జ్వరాలతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులకన్నా ప్రైవేట్ ఆసుత్రుల్లో ఈ సంఖ్య ఎక్కువగా ఉంటుంది. రోజు వందల సంఖ్యలో దగ్గు, జ్వరం వంటి సమస్యలతో రోగులు వస్తున్నారని వైద్యులు పేరొ ్కన్నారు. టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియావంటి వ్యాధులు రోజురోజుకూ విజృంభిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. చెస్టు ఆసుపత్రి ఓపి విభాగానికి వచ్చే రోగుల్లో 20శాతం వీరే ఉంటున్నారని చెబుతున్నారు. ఈ సమస్య వారాలు, నెలల తరబడి తగ్గకపోతే అది అస్తమా, బ్రాంకైటిస్ వ్యాధులకు దారితీస్తుందని చెబుతున్నారు. పెద్దవారిలో ఆస్తమా,బ్రాంకైటిస్, పిల్లలో న్యూమోనియా వ్యాధులు వస్తాయని పేర్కొంటున్నారు. మొదటిదశలో అతితక్కువ స్థాయిలో ఉంటుందని రెండోదశకు వచ్చేసరికి ఆస్తమా లక్షణాలు చోటు చేసుకుంటాయని చెప్పారు. మూడు, నాలుగు దశల్లో వారానికి రెండు, మూడు సార్లు రాత్రి పూట దగ్గు, ఆయాసంతో బాధపడుతుం టారని తెలిపారు.

**వాహన చోదకులకే ఎక్కువ ..**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 30 నుంచి 35 శాతం మంది వాహన చోదకులు ఈజబ్బు బారిన పడుతున్నట్లు వైద్యులు అంచనా వేస్తున్నారు. ఇందులో ఎక్కువగా 25న నుంచి 40ఏండ్ల వయస్సు వారే ఉంటున్నట్లు చెబుతన్నారు. పాదాచారుల్లో కూడా 20శాతం వరకు దగ్గు,ఆయాసం, గొంతు నొప్పులతో బాధపడుతున్నారని, గృహిణిల్లోనూ 30 శాతానికిపైగా వీటి బారిన పడుతున్నారని పేర్కొన్నారు. సీజన్‌కు అనుగుణంగా వైరస్ మార్పులు చెందుతుండటంతో ఎక్కువ సమయంలో ఇంట్లో గడపటం, రోగ నిరోధకశక్తి స్తాయి తగ్గిపోవడం వల్ల చాలామంది వైరస్‌ల బారిన పడుతున్నారని విరిస్తున్నారు.నగరంలో నెలకొన్న వాతావరణ కాలుష్యం, బహిరంగ ధూమపానం వల్ల గొంతు సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని వైద్యులు అంటున్నారు. గాలిలో తేమ, వాతావరణ కాలుష్యం వల్ల గొంతులో మార్పులు చేసుకుంటున్నాయని చెబుతున్నారు. గొంతులో ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వల్ల వాయిస్‌బాక్స్ దెబ్బతినడం, మాటలు గరగరగా రావడ, గొంతులో నొప్పి, వాపు వంటి ఇబ్బందులు ఉంటాయని వెల్లడిస్తున్నారు.

# పబ్లిక్ సిటీ స్టంట్...



**దూకుడు పెంచిన ఆశావహులు..**
**ఓటర్ నాడి పట్టే బాధ్యత కన్సల్టెన్సీలకు**
**వారిచ్చే రిపోర్టుల ఆధారంగా ప్రచార కార్యక్రమాలు..**
**అదనంగా బూత్‌స్థాయి సోషల్‌మీడియా ఇన్‌ఛార్జ్‌లు**

**హైదరాబాద్, ఆగస్టు 17 ,ప్రభాతవార్త:** ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే ఇంటింటికీ తిరడడం వాల్‌పోస్టర్లు వేయడం, లేదా వీధివీధిన మైకుల్లో ప్రచారం చేసేవాళ్లు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. ఇప్పుడు రాజకీయ పార్టీలు, నాయకులు స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారు. ఎక్కువ ఖర్చు పెట్టకుండానే ఓటర్లకు దగ్గరయ్యేలా ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీనికోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కన్సల్టెన్సీల ద్వారా సమాచారాన్ని సేకరించడం, సోషల్‌మీడియా ఇన్‌ఛార్జ్‌ల నియామకం వంటివి చేపట్టి సామాజిక మాధ్యమాల ద్వారాతమ ప్రచార కార్యక్రమాలను జనాల్లోకి తీసుకెళ్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా రాజకీయ కోలాహలం మొదలైంది. దీంతో నియోజకవర్గాల్లో ఖచ్చితం పోటీచేయాలనుకునే అభ్యర్థులు తమ ప్రచార కార్యక్రమాల్ని ముమ్మరం చేసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా పనికొచ్చే ఏ అవకాశాన్ని వారు వదులుకోవడం లేదు. నిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు. గత ఎన్నికల తర్వాత అంటీ ముట్టనట్లుగా వ్యవహరించిన నాయకులు సైతం ఇప్పుడు హఠాత్తుగా జనాల్లో తిరుగుతున్నారు. అమ్మా బాగున్నావా..అక్కా బాగున్నావా...అన్నా ఎలా ఉన్నావ్ అంటూ వరసలు కలుపు తున్నారు. శుభకార్యాలకు,చావులకు హాజరవుతున్నారు.తమ నియోజకవర్గం పరిధిలో ఎవరైనా చనిపోతే వెంటనే అక్కడ వాలిపోతూ ఆర్థిక సాయం అందజేస్తున్నారు.

**వ్యూహాల బాధ్యత కన్సల్టెన్సీలకు..**

ప్రస్తుత ప్రజాప్రతినిధులతోపాటు ఆశావాహులు తమ గెలుపుకోసం వ్యవహరించాల్సిన వ్యూహాల కోసం కన్సల్టెన్సీలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికే బరిలో నిలిచిన నాయకులు ఆకన్సల్టెన్సీల సూచనలు, సలహాల మేరకే పనిచేస్తున్నారు. ఆయా కన్సల్టెన్సీల సూచనల మేరకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు సోషల్ మీడియాలో తమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించేందుకు పీఆర్ఓలను, పీఏలను సోషల్‌పోస్ట్ ఇన్‌ఛార్జ్‌లను నియమించుకుంటున్నారు. దీంతో నాయకులు పర ్యటన వివరాలను నోట్ చేసుకుంటూ వారు షెడ్యూల్ విడుదల చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలు వివరాలతో కూడిన పత్రికా ప్రకటలు విడుదల చేస్తున్నారు.

**సోషల్ మీడియాకే అధిక ప్రాధాన్యత..**

ఇప్పుడున్న ప్రచారణ సాధనాల్లో సోషల్ మీడియాదే అగ్రతాంబూలం కావడంతో అభ్యర్థులు తాము చేసిన కార్యక్రమాలను ఫేస్‌బుక్ వాట్సప్ ట్విటర్ ద్వారా పోస్ట్ చేసేందుకు బూత్‌లెవల్లో సోషల్‌మీడియా ఇన్‌ఛార్జ్‌లను నియమించుకుంటున్నారు. వారు ప్రత్యేకంగా ఫోటోషాప్‌లో డిజైన్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయిస్తున్నారు. ఇలా అప్‌డేట్ చేసేందుకు డివిజన్‌కు ఒకరిని నియమించి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు.రాబోయే ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించనున్నందున ఆదిశగా నాయకులు ప్రచార సైన్యాన్ని సిద్దం చేసుకుంటున్నారు.నేతల సభలు సమవేశాలకు సంబంధించిన ఫోటోలు ప్రసంగాలు వీడియోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేసు ్తన్నారు. విలేకరుల సమావేశాలు, సభలను ఫేస్‌బుక్, యూట్యూబ్ చానళ్లలో లైవ్‌లు సైతం పెడుతున్నారు.

# తెలంగాణ విముక్తి పోరాట యోధులు స్వామి రామానందతీర్థ

**తెలంగాణ పోలిసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త**

**చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** నైజామ్ పాలనలో తెలుగు భాష సంస్కృతిల పరిరక్షణకు ఉద్యమించిన స్వామి రామానంద తీర్థ కడదాకా తెలంగాణ విముక్తికి పోరాడిన మహనీయుడు అని తెలంగాణ పోలిసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. గురువారం త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన శతాబ్ది పూర్వమహనీయుల యాదిలో భాగంగా స్వామి రామానంద తీర్థ సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ ఆంధ్రమహాసభ స్థాపనలో కీలకపాత్రపోషించిన రామానందతీర్థ పూర్వ ప్రధాన మంత్రి పీవీ.నరసింహారావుకు మార్గదర్శి అని వివరించారు. పాత్రికేయులు జయసూర్య మాట్లాడుతూ తెలంగాణ భారత ప్రభుత్వంలో విలీనం కావటంలో రామానందతీర్థ కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైజ్‌మెన్‌క్లబ్ పూర్వక్షేత్రాధికారి వైఎస్ఆర్.మూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొల్లేటి దామోదర్‌గుప్త

# తప్పుడు పత్రాలతో భూమిని కాజేసేందుకు యత్నం

**మేయర్ నీలారెడ్డి**

**నిజాంపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** కొంతమంది వ్యక్తులు తప్పుడు ధృవపత్రాలతో అనుమతులు పొంది శ్మశానవాటిక, డంపింగ్‌యార్డు స్థలం కాజేసేందుకు యత్నిస్తున్నారని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలారెడ్డి పేర్కొన్నారు. ఎన్ఎంసి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రగతినగర్‌లో చాల సంవత్సరాలుగా శ్మశానవాటిక, డంపింగ్‌యార్డు వాడుకలో ఉన్నాయని, కొంతమంది వ్యక్తు షంశీగూడ సర్వేనంబర్ 57పేరు చెప్పి కోర్టు తీర్పు ఉన్న తప్పుడు పత్రాలను చూపి సదరు స్థలాన్ని కాజేసేందకు కబ్జాకు దిగారన్నారు. స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తూ డంపింగ్‌యార్డు పూడ్చి వేసి ఆక్రమించేందుకు యత్నిస్తున్నారన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా సదరు భూమి కార్పొరేషన్‌కు కేటాయించాడానికి కృషి చేస్తామన్నారు. ఆస్తి పన్న శాతం హెచ్చుతగ్గులు ఉన్నందున ఇంటి పన్ను విధించడంలో తీవ్ర వ్యత్యాసాలు వస్తున్నందున్న కార్పొరేషన్ పరిధిలో అన్ని ప్రాంతాల సముదాయాలకు ఒకె విధమైన పన్నుశాతం, నివాసేతర సముదాయాలకు ప్రస్తుతమున్న పద్దతిలోనే పన్నుశాతం విధించేందకు కౌన్సిలర్ ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు ఈనెల చివరోన్ల లాటరీ పద్దతిలో కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఫ్లోర్‌లీడర్ ఆగం పాండుముదిరాజ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ కొలన్ నీలారెడ్డి

# 26,27తేదీల్లో "ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్"

**మెడల్స్‌ను ఆవిష్కరించిన డిజిపి అంజనీకుమార్**

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ రన్నర్ సొసైటీ-ఎన్ఎండిసి,ఐడిఎఫ్‌సిల ఆధ్వర్యంలో ఈనెల 26,27తేదీల్లో నగరంలో దేశంలోనే అతిపెద్ద రెండవ మారథాన్ జరగనుంది. గురువారం బంజారాహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో డిజిపి అంజనీకుమార్ హాజరై రన్‌మెడల్స్‌ను ఆవిషనకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ అన్నిరంగాల్లో ప్రపంచంతో పోటీపడుతుందన్నారు. తలసరి ఆదాయంలో భాతరదేశంలోని మొదటి మూడు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా ఉందన్నారు. హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందడానికి చాలా అవకాశాలున్నాయన్న ఆయన ఈకార్యక్రమంలో పోలీసులు కూడా ఒకభాగమని దీనికి పూర్తి సహాయసహకారాలు అందిస్తామన్నారు. కాగా ఆగస్టు 26న ఉదయం 7గంటలకు హైటెక్స్‌లో 5కెరన్ జరుగుతందని, ఆగస్టు 27 ఆదివారం ఆఫ్‌మారథాన్, ఫుల్‌మారథాన్‌లు నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వద్ద ప్రారంభమవుతాయని 10కెరన్ హైటెక్స్‌నుంచి ప్రారంభమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎండిసి మేనేజింగ్ డైరెక్టర్ అమితవ ముఖర్జీ, ఐడిఎఫ్‌సి హెడ్ నిరీష్‌లాలన్ తదితరులు పాల్గొన్నారు.




నిర్వాహకులతో కలిసి మెడల్స్ ఆవిష్కరిస్తున్న డిజిపి అంజనీకుమార్

# బిసిల శంఖారావ సభకు భారీ ఏర్పాట్లు

**చిక్కడపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు మెజారిటీ జనాభా కలిగిన స్థానాల నుంచి ఎన్నికయ్యే విధంగా క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు బీసీ రాజ్యాధికార సమితి అధినేత దాసు సురేశ్ అన్నారు. ఇందుకుగాను బీసీ రాజ్యాధికార సమితి కొనసాగిస్తున్న నియోజకవర్గస్థాయి నిర్మాణాత్మక కార్యక్రమాలు బలోపేతం చేసే దిశగా కరీంనగర్‌లో 19న 'బీసీల శంఖారావ సభ' నిర్వహిస్తున్నట్లు వివరించారు. బాగ్‌లింగంపల్లిలోని సమితి కేంద్ర కార్యాలయంలో శంఖారావ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. వార్డుసభ్యుడి నుంచి మున్సిపల్ చైర్మన్ వరకు గడచిన 40 ఏళ్లలో స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌ల ద్వారా ఎన్నుకోబడిన నాయకులు సభకు హాజరు కావాలని కోరారు. రాజ్యాధికారాన్ని అడిగితే ఎవరూ ఇవ్వరని, అగ్రవర్ణాలకు బీసీల ఓట్లపై అనివార్యతను ఏర్పాటు చేసి పటిష్ట వ్యూహంతో ముందుకు వెళితేనే ఇది సాధ్యమవుతుందన్నారు. ఈ దిశగా కరీంనగర్ సభకు పెద్దఎత్తున ప్రజాసంఘాలు, ఉద్యమ సంఘాలు, కుల సంఘాలు, మహిళా సంఘాల నాయకులను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు.

చట్టసభలలో బీసీలకు రాజ్యాధికారం సిద్దించడం ద్వారానే బీసీల తలరాతలు మారుతాయని, అధికారం అన్నివర్గాలకు చేరువ అయ్యే వరకు తమ పోరాటాలను క్షేత్రస్థాయి నియోజక వర్గాలలో మరింత ఉధృతం చేసి బీసీలు రాజ్యాధికారం చేపట్టేలా ముందుకు సాగుతామని వివరించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు దొంత ఆనందం, మహిళా కన్వీనర్ బోనం ఊర్మిళ, గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ భారత మురళీధర్, సికింద్రాబాద్ ఇంచార్జ్ బొమ్మ నరేందర్, సీనియర్ బీసీ నాయకులు హరిత్ రూడా, చేనేతవర్గాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాస్, యువ నాయకులు మడత కిషోర్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.



బిసి శంఖారావ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

# ఎస్సీవర్గీకరణపై రేవంత్‌రెడ్డి వైఖరి మార్చుకోవాలి

**మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్**

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై గతంలో ఉషా మెహ్రా కమిషన్, ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్‌తోపాటు ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణ చేయడానికి వీలుకాదని తేల్చిచెప్పి నప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వర్గీకరణకు మద్దతిస్తామనడం సరికాదని తెలంగాణ రాష్ట్ర మాలసంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ అన్నారు. ఈమేరకు గురువారం నగరంలోని అంబేద్కర్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో 7 రాష్ట్రాలు అనుకూలంగా, 13 రాష్ట్రాలు 2 కేంద్ర ప్రాంతాలు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రమంత్రి నారాయణస్వామి సైతం ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీలుకాదని తేల్చిచెప్పా రన్నారు. అయినప్పటికీ టిపిసిసిచీఫ్ రేవంత్‌రెడ్డి తెలంగాణలో ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరలేపుతూ వర్గీకరణకు వత్తాసు పలకడం సమంజసం కాదన్నారు. దీనిపై ఆయన తనవైఖరి మార్చుకోవాలని లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు.

దళితులపై ప్రేమ ఉంటే రిజర్వేషన్ల లబ్ధి పొందని వెకనబడిన అనుంబధ కులాలకు సంచార జాతులకు కేంద్రం నుంచి ప్రత్యేక బడ్జెట్ వచ్చే విధంగా పోరాడాలని తప్పా దళితులమధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్లు గుడిమల్లే వినోద్‌కుమార్, బేర బాలకిషన్, బత్తుల రాంప్రసాద్, రావుల విజయ్‌కుమార్, మల్లేష్, దండు లక్ష్మణ్, అరవింద్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న చెరుకు రాంచందర్

# పూలమార్కెట్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**మెహిదీపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :** గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూలమార్కెట్‌లో అక్రమంగా నిర్మించిన కొన్ని షెడ్లను మార్కెట్ అధికారులు గురువారం కూల్చివేశారు. మార్కెట్‌లోని పార్కింగ్ స్థలాలతోపాటు ఇతర ప్రదేశాలలో ఎన్నో ఏళ్లుగా కొందరు వ్యాపారులు అక్రమంగా షెడ్లను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తుండడం, మార్కెట్ ఆదాయానికి గండి కొడుతుండడంతో మార్కెట్ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొద్ది రోజులుగా కొరడా ఝుళిపిస్తున్నారు. గతనెల 25న మార్కెట్‌లోని పూలదండల షాపులపై అధికారులు కొరడా ఝుళిపించగా వ్యాపారులు ఆందోళన చేపట్టి నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుసేన్ మెరాజ్‌ను ఆశ్రయించారు. దీంతో ఎమ్మెల్యే మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి వారం రోజులు గడువు తీసుకున్నారు. అయినా పూలదండల వ్యాపారులు షెడ్లను ఖాళీ చేయకపోగా షాపుల్లోనే మరల వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో మార్కెట్ అధికారులు నోటీసులు జారీచేసి గురువారం షెడ్లను కూల్చివేశారు. మార్కెట్‌లోని రైతు షెడ్డు వద్ద ఏర్పాటు చేసిన షాపు, కార్యాలయం పక్కనేఉన్న షాపులతోపాటు ప్రధాన గేటు పక్కనే ఉన్న అలంకరణ వస్తువులు అమ్మే షాపులు, అదేవిధంగా రిటైల్ కూరగాయల మార్కెట్‌లోని కిరణా షాపును నాలుగు జేసీబీల సహాయంతో కూల్చివేశారు.కూల్చివేతల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కుల్సుంపుర ఏసీపీ జావెద్, గుడిమల్కాపూర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రహ్మాన్ సిబ్బందితో మార్కెట్‌లో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కూల్చివేతల్లో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఎన్.అపర్ణ, గ్రేడ్-2 అధికారి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

**అక్రమంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు**
**అపర్ణ (గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ)**

గుడిమల్కాపూర్ వ్యవసాయ (హోల్‌సేల్) మార్కెట్, రిటైల్ మార్కెట్, పి.ఇంద్రారెడ్డి మార్కెట్‌లలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఎన్.అపర్ణ హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతితోనే మార్కెట్‌లో షాపులను నిర్మించాల్సి ఉంటుందన్నారు.గతంలోనే మార్కెట్‌లో అక్రమంగా ఉన్న షాపులను కూల్చివేస్తుంటే కొందరు వ్యాపారులు న్యాయపరమైన అంశాలను మా దృష్టికి తీసుకువచ్చారని, ఇప్పుడు న్యాయపరమైన అంశాలు తొలగిపోవడంతో షాపులను కూల్చివేశామని తెలిపారు.



గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూలమార్కెట్‌లో అక్రమంగా వేసిన షాపులను కల్చివేస్తున్న అధికారులు

# ధర్నాలతో దద్దరిల్లిన్న నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్

**నిజాంపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గురువారం భాజపా, కాంగ్రెస్ శ్రేణులు పోటాపోటీగా ధర్నాకు దిగారు. అర్హులైనవారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలి, మంజీరా నీటిబిల్లులు పాతపద్దతిలో వసూలు చేయాలి, జెఎన్‌టియు-ప్రగతినగర్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించాలి, ప్రగతినగర్‌లో కబ్జాకు గురైన శ్మశానవాటిక, డంపింగ్‌యార్డులను కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోవాలి అంటూ నినాదాలు చేస్తూ కార్పొరేషన్ ఎదుట బైఠాయించడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో మేయర్, కమీషనర్ మీ సమస్యలను మాపరిధిలో ఉన్నవి మేము వీలైనంత త్వరితంగా పరిష్కరిస్తామని మిగతావి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపినప్పటికి వారు ససేమిరా అంటూ ధర్నా కొనసాగించారు. ఇక మేయర్ హామివ్వడంతో ధర్నా ఉపసంహరించుకున్నారు. ధర్నాలో భాజపా, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




ఎన్ఎంసి ఎదుట ధర్నా చేస్తున్న భాజపా శ్రేణులు



ఎన్ఎంసి ఎదుట బైఠాయించిన కాంగ్రెస్ శ్రేణులు



సోమేష్‌కుమార్‌తో సమావేశమైన ఆర్.కృష్ణయ్య తదితరులు

## దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రూ. లక్ష ఇవ్వాలి

**సిఎం సలహాదారు సోమేష్‌కుమార్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి**

**హైదరాబాద్, ఆగస్టు 17,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు అందిస్తున్న లక్ష రూపాయల పథకాన్ని దరఖాస్తు చేసుకున్న 5లక్షల 28 వేల మందికి మంజూరు చేసేవిధంగా సిఎం కెసిఆర్‌తో చర్చించి నిర్ణయం తీసుకునేవిధంగా ఒప్పించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు సోమేష్‌కుమార్‌ను కోరారు. ఈమేరకు గురువారం సచివాలయంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు బిసి డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ లక్ష పథకాన్ని దరఖాస్తు దారులందరికీ అందించడంతోపాటు కేవలం 15 కులాలకే కాకుండా బిసిజాబితాలోని 130కులాలకు అందజేయలన్నారు. అలాగే జూన్‌లోగా లబ్దిదారులకు లక్షరూపాయలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలను విడుదల చేయాలని, కాలేజీ కోర్సులు చదివే బిసివిద్యార్థులు పూర్తి ఫీజులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సోమేష్‌కుమార్‌ను కోరారు. కార్యక్రమంలో నాయకులు లాల్‌కృష్ణ, నీలవెంకటేష్, వేముల రామకృష్ణ, బిసి వెంకట్, భాస్కర్ ప్రజాపతి, ఆరవింద్, భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన "మేరుత్సవ్ 2023" పోటీలు



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

**హైదరాబాద్, ఆగస్టు 17,ప్రభాతవార్త:** వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, స్నేహపూర్వక పోటీలతో మేరుత్సవ్ 2023" ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం నగరంలోని మేరు ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ప్రారంభమైన ఈ పోటీలకు 65 పాఠశాలల నుంచి సుమారు 5500 మందికిపైగా విద్యార్థులు పోటీపడుతున్నారు. ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సత్యశ్రీ బెనర్జీ మాట్లాడుతూ మూడేళ్లుగా మేరుత్సవ్ పేరుతో ఈపోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈపోటీల్లో ముఖ్యంగా విద్యార్థుల కళ, సైన్స్,టెక్నాలజీ, ఇన్నోవేషన్ వంటి పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. ముఖ్యంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఒకచోటికి చేర్చడం వల్ల వారిలో స్నేహభావం పెంపొదడటంతోపాటు పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఈసందర్భంగా ప్రారంభవేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో ఆలరించారు.

## రూబిక్స్ క్యూబ్‌తో రూపొందించిన చిత్రాన్ని మంత్రి కెటిఆర్‌కు అందించిన తలసాని సాయికిరణ్



కేటీఆర్ కి రూబిక్స్ క్యూబ్స్ తో రూపొందించిన చిత్రాన్ని అందిస్తున్న తలసాని,సాయి కిరణ్ యాదవ్

**బేగంపేట ఆగస్టు 17,ప్రభాతవార్త :** మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్ ఆధ్వర్యంలో రూబిక్స్ క్యూబ్ తో కేటీఆర్ చిత్రాన్ని రూపొందించారు. ఈ చిత్రానికి సంబంధించిన ఫోటో ఫ్రేమ్ ను గురువారం పీవీ మార్గ్ లోని థ్రిల్ సిటీ కి వచ్చిన సందర్భంగా మంత్రి కేటీఆర్ కు తలసాని సాయి కిరణ్ యాదవ్,మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో అందజేసారు. ఈ చిత్రాన్ని మంత్రి కేటీఆర్ ఎంతో ఆసక్తిగా తిలకించి చిరునవ్వు చిందించారు.

## మంత్రి తలసానిని కలిసిన బిఆర్ఎస్ నేతలు



మంత్రి తలసానికి రాధాకృష్ణ ప్రతిమను అందచేస్తున్న దృశ్యం

**అఫ్జల్‌గంజ్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** తెలంగాణ పశు సంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను బిఆర్ఎస్ నాయకులు బబుత్‌సింగ్ రాజ్‌పురోహిత్ ఉదయ్‌సింగ్‌చౌహాన్, కిషోర్‌సింగ్ రాజ్‌పురోహిత్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు రాధాకృష్ణ ప్రతిమను అందచేశారు. ఈ సందర్భంగా రాజస్థాన్ సంఘం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దీప్‌సింగ్‌జీ రాథోడ్,నిర్మల్‌సింగ్‌రాజ్‌పుత్, గంగాసింగ్ రాజ్‌పుత్, మహేందర్‌సింగ్ రాజ్‌పు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు

**చార్మినార్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను గురువారం రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిశారు.కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం రేషన్ డీలర్ల కమిషన్‌ను పెంచిన స ందర్భంగా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్య క్షులు నాయికోటి రాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్‌తో పాటు పలువురు కలిసి మంత్రి గంగుల కమాలాకర్‌కు మెమోంటోను ప్రధానం చేసి శాలవు కప్పి సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమిషన్ పెంచి నందుకు వారు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్,పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ డీలర్లకు క్వింటాకు 90 రూపాయలు నుంచి 140 రూపాయలు వరకు కమిషన్ పెంచిందని తెలిపారు.ప్రభుత్వం కమిషన్ పెంచటంతో తెలంగాణ రాష్ట్రంలోని 17,225 మంది రేషన్ డీలర్లకు లాభం కలుగుతుందని ఆయన తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్,గ్రేటర్ హైదరాబాద్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీధర్ వల్లాల,సర్కిల్ ఆరు రేషన్ డీలర్ల సంక్షేమ అధ్యక్షులు కుమార్,డీలర మురళీతో పాటు పలువురు పాల్గొన్నారు.



మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

# లక్ష మంది రవాణారంగ కార్మికులతో 'ప్రగతిభవన్ ముట్టడిస్తాం




మాట్లాడుతున్న వెంకటేశం

**చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి పెండింగ్‌లో ఉన్న రవాణారంగ కార్మికుల సమస్యలు తక్షణ పరిష్కారానికి లక్షమంది రవాణారంగ కార్మికులతో 'ఛలో ప్రగతిభవన్' ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర రవాణారంగ కార్మిక సంఘాల జేఏసీచైర్మన్ బి.వెంకటేశం హెచ్చరించారు. రవాణారంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమని అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఆటో, మోటారు రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. రవాణారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో బిఆర్‌టియు అనుబంధ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకంతో కార్మికులున్నారన్నారు. రాష్ట్రంలో ఆటో, క్యాబ్, లారీ, డీసీఎం, బస్సు డ్రైవర్స్ ప్రజారవాణా సరుకు రవాణా చేస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రైవేట్ ఫైనాన్షియర్ల వద్ద అప్పులు తీసుకుని వాహనాలు నడుపుతున్నారని అన్నారు. సెట్విన్ మాజీ చైర్మన్ మీర్ ఇనాయత్‌ఆలీ బాక్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 15లక్షల మంది రవాణారంగంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగులకు కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలనని, ఆటో, క్యాబ్ ఛార్జీలను పెంచాలని కోరారు. ఈ సదస్సులో ఏఐటియుసి సీనియర్ నేతలు వివిఎస్.బోస్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు జె.సూర్యంతో పాటు జేపీసీ రాష్ట్ర నేతలు సిహెచ్.జంగయ్య, కొంరెల్లి బాబు, బైరగోని రాజు గౌడ్(ఏఐటియుసి), శ్రీకాంత్, అజయ్‌బాబు(సిఐటియు), ఎ.సత్తిరెడ్డితో పాటు అన్ని ఆటో, క్యాబ్, ట్రాలీ, లారీ, మహ్మద్ అమానుల్లాఖాన్(ఆటో జేఏసీ), నగేష్(బిఆర్ఎస్‌కెవి), తిరుమలేష్, డి.ఆంజనేయులు, షేక్ సల్లావుద్దీన్, సతీష్ పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జీవిత విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లెరవికుమార్‌గౌడ్**

**చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న జీవిత విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జీవన పోరాట చిత్రాల ఆర్ట్ ఎగ్జిబిషన్‌ని పల్లె రవికుమార్‌గౌడ్ ప్రారంభించారు. తాటికల్లు కిక్కు ఫుల్ ఆడియో పాటను ప్రజావాగ్గేయకారుడు జయరాజ్ ఆవిష్కరించారు. భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో ప్రసంగించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రఅధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ పాపన్న ఎగ్జిబిషన్‌లో ఉన్న చిత్రాల గురించి వివరించారు. 350 సంవత్సరాల క్రితమే ఒక సామాన్యమైన కల్లుగీత వృత్తిలో పుట్టిన పాపన్న భూస్వాములకు, మొగల్ రాజులకు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటను జయించిన మొనగాడు పాపన్న అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నేటితరం పనిచేయాలని, కులమతాలకు అతీతంగా కృషి చేయాలన్నారు. తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్‌గౌడ్ మాట్లాడుతూ సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా పాపన్న జీవిత గాధలను కళ్లకు కట్టినట్టు ఉన్నాయన్నారు.

ప్రజా వాగ్గేయకారుడు జయరాజ్ 'తాటికల్లు కిక్కు పుల్లు ఆడియో' పాటను విడుదల చేసి ప్రసంగించారు. ప్రకృతి ఇచ్చిన తాటి ఈత చెట్ల ద్వారా వచ్చిన కల్లు ఆరోగ్యానికి మంచిద న్నారు. చెట్లను పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పాట ప్రజలలో చైతన్యం కల్పిస్తుందని, కల్లుపై రాసిన పాట చాలా బాగుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, చిత్రకారుడు భాస్కర్, పాటరచయిత, గాయకుడు పల్లె నరేందర్ లను ఈ సందర్భంగా సత్కరించారు. సమావేశంలో గీత పనివారల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కవి, రచయిత కెవిఎల్, సుప్రజ ఆసుపత్రి శిగ విజయకుమార్‌గౌడ్, భీమగోని చంద్రయ్య, వి.వెంకటనరసయ్య, కుర్ర ఉప్పలయ్య, అంబాల శ్రీనివాస్, బోయపల్లి సుధాకర్, కుర్ర అనీల్,సురుగు రాజేశ్, వివిధ గౌడ సంఘాల నాయకులు అంబాల నారాయణగౌడ్, బూర మల్సూర్‌గౌడ్, ప్రభులింగం గౌడ్, రామ్మోహన్‌గౌడ్, కొండల్‌గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. పాట రచయిత గ్రామం ఇప్పగూడెం పెద్దలు, సొసైటీ అధ్యక్షుడు, గీత కార్మికులు, బంధువులు పాల్గొన్నారు.

## శ్రీదశ ముఖమహా విద్యాగణపతిగా ఖైరతాబాద్ గణేషుడు

**హైదరాబాద్, ఆగస్టు 17,ప్రభాతవార్త:** వినాయచవితి వేడుకల్లో స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచే ఖైరతాబాద్ బడా గణేష్ '2023 పోస్టర్‌ను నిర్వాహకులు విడుదల చేశారు. ఈఏడాది శ్రీదశ ముఖమహా విద్యాగణపతిగా ఖైరతాబాద్ గణేషుడు కొలువు తీరనున్నారు. శ్రీదశ ముఖ మహావిద్యా గణపతి ఎడమవైపు శ్రీ పంచముఖ లక్ష్మీ నారసింహస్వామి, కుడివైపు శ్రీవీరభద్రస్వామి కొలువు తీరనున్నారు. బడా గణేషుడి వద్ద సరస్వతీ దేవి ఒకవైపు వరాహ దేవి మరో వైపు కొలువు దీరనున్నారు. కాగా ఏడాది ఖైరతాబాద్ గణపతి 69 సంవత్సరాలు పూర్తి చేసుకోనుంది. ఇప్పటికే బడా గణేష్ నిర్మాణపనులు వేగంగా జరగుతున్నాయి. భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు మూడు వైపులా ఈసారి కొత్తగా రోడ్లు వేస్తున్నారు.

**'మాదిగల విశ్వరూప మహాసభ' ముషీరాబాద్ ఇన్‌చార్జ్‌గా గజ్జెల రాజశేఖర్‌మాదిగ**

**చిక్కడపల్లి, ఆగస్టు 17ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎంఎస్‌పి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబోయే 'మాదిగల విశ్వరూప మహాసభ' విజయవంతం చేయడానికి ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి ఇంచార్జ్‌గా గజ్జెల రాజశేఖర్‌మాదిగను నియమితస్తూ సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశాలు జారీ చేశారు. మాదిగల విశ్వరూపం మహాసభ విజయవంతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని గజ్జెల రాజశేఖర్ మాదిగ వివరించారు. తనపై నమ్మకంతో నియోజకవర్గం ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించిన మందకృష్ణమాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అక్టోబర్‌లో జాతీయ సెమినార్‌కు ఏర్పాట్లు

**చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** అణగారినవర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్పవ్యక్తి మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి అని మాజీ ఎంపి జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. నిస్వార్ధంగా ఆయా వర్గాల కోసం విశేషంగా కృషి చేశారన్నారు. బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఇన్సిటీట్యూట్‌లో కాకాస్ మాంటిస్సోరి స్కూల్ ప్రారంభోత్సవ సభ జరిగింది. కార్యక్రమంలో విశాఖ ఇండస్ట్రీస్ ఎండి జి.సరోజా వివేకానంద, జాయింట్ ఎండి వంశీ కృష్ణ గడ్డం, స్కూల్ వ్యవస్థాపకురాలు రోష్ని తదితరులు పాల్గొన్నారు. విద్యకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి వెంకటస్వామి అని, కార్మికులు, పేద బడుగువర్గాల కోసం ఏదో చేయాలనే తపనతో ఉండే వ్యక్తి వెంకటస్వామి అని, తన తండ్రి ఆశయాల సాధన కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబరులో నిర్వహించతలపెట్టిన జాతీయ సెమినార్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ సృజనతో కలిసి వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు.

## అద్భుతంగా సాగిన 'దేశభక్తి గానం'

**చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** వేదభూమి, కర్మభూమి వంటి భారతదేశంలో మనందరం జన్మించడం అదృష్టమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండయా ఉన్నతాధికారి గరికపాటి వెంకట్ అన్నారు. అల్లంఛాయ్ కల్చరల్ అధినేత గోర్తి చంద్రశేఖర్ నిర్వహణలో త్యాగరాయ గానసభలో 'దేశభక్తి గానం' జరిగింది. గాయనీ గాయకులు పాల్గొని పాటలను హృద్యంగా ఆలపించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గరికపాటి వెంకట్ మాట్లాడుతూ అల్లం జీర్ణ శక్తికి ఛాయ్ ఉత్తేజానికి ఉపయోగం అన్నారు. ఆ పేరిట సంస్థను స్థాపించి వైవిధ్య పాటల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలు కోల్పోయిన భగత్‌సింగ్ వంటి మహనీయులు నిత్యస్మరణీయులు అని అన్నారు.ఎన్నిసార్లు విన్నా శ్రోతలను వుత్తేజితులను చేసే 'పుణ్యభూమి నా దేశం నమో నమామి' గీతాన్ని ప్రముఖ గాయనీ గాయకులు పవన్ ఉమాపతి, వినోద్‌బాబు, సురేఖ, రేవతి బృందం అద్భుతంగా ఆలపించారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా..

**ఫిల్మ్‌నగర్, ఆగస్టు 17, ప్రభాతవార్త :**

బిజెపి తెలంగాణ రాష్ట్ర శాక పిలుపుమేరకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో పేదలను బిఆర్ఎస్ సర్కార్ మోసం చేస్తున్నదని ఆరోపిస్తూ గురువారం ఖైరతాబాద నియోజకవర్గం బిజెపి శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా జరిగింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లోని షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం పోలీసులు వారిని చెదరగొట్టి బిజెపి మహిళలను, కార్యకర్తలను బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా భాజపా నేతలు మాట్లాడుతూ మహిళా కార్యకర్తల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి**

**ఫిల్మ్‌నగర్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ఫిలింనగర్ పద్మాలయా అంబేద్కర్ నగర్ బస్తీ వాసి రాజారామ్ యాదవ్ కుటుంబంపై అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరుడు, పార్టీ నాయకుడు కృష్ణ కక్షపూరితంగా గంజాయి తాగే కిరాయి గూండాల బ్యాచ్ 30మందిని బస్తీలోకి పిలిపించి బిజెపి సీనియర్ నాయకుడు రాజారామ్ కుటుంబంపై దాడి చేసి ఇంటిపై రాళ్ళ వర్షం కురిపించారని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. ఇంట్లో కుటుంబ సభ్యులపైన మహిళలపైన దాడి చేయడం జరిగిందని, అధికార పార్టీ ఎమ్మెల్యే అండదండలు చూసుకుని బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు రోజు రోజుకు ఎక్కువయ్యాయని, సామాన్య ప్రజలను బస్తీల్లో ప్రతిరోజు ఏదో ఒకవిధంగా ఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నారని ఆరోపించారు. బుధవారం రాత్రి రాజారామ్ ఇంటిపైన జరిగిన దాడే వీరి అరాచకాలు ఎంత మితిమీరాయో చెప్తున్నాయన్నారు. దాడి జరిగిన విషయం తెలియగానే ఖైరతాబాద్ రామచంద్రారెడ్డి బస్తీకి చేరుకుని రాజారామ్ ఇంటిని పరిశీలించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దాడిచేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జూబ్లీ హిల్స్ ఏసిపిని చింతల రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా కోరడం జరిగింది.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలను ఆదుకుంటుంది : ఎమ్మెల్యే

**నార్సింగి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. గురువారం మణికొండ మున్సిపల్ పుప్పాలగూడ ప్రాంతానికి చెందిన విజయలక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కష్టాలను దగ్గరనుంచి చూసిన నాయకుడు కేసీఆర్ సిఎం అవ్వడం వల్లనే అనేక సంక్షేమ పతకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, కళ్యాణలక్ష్మీ, రైతు బంధు, రైతు భీమా వంటి పతకాలు పేదలకు అందజేస్తున్నారన్నారు. నిరంతరం నిరుపేదల బాగు కోసం పరితపించే సీఎం కేసీఆర్‌కు మూడోసారి అధికారంను అప్పగిస్తేనే సంక్షేమ పతకాలు మళ్లీ కొనసాగుతాయన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు బి.శ్రీరాములు, కౌన్సిలర్ వసంత్ కుమార్ చౌహాన్, నాయకులు కుమార్, నరేందర్, శ్రావణ్, రాఘవేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 17, ప్రభాతవార్త :** ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని సిసి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సూచించారు. గురువారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని చంద్రమ్మకాలనీలో ఏడు లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, కాశినాథ్‌యాదవ్, వెంకటేష్, సాయిగౌడ్, కిరణ్, లింగయ , ఆనంద్, మనెమ్మ, మల్లీశ్వరి, సుజాత, శివమ్మ, పద్మ, ఏఈ శ్రావణి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ రవికుమార్‌లు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య..

**కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 17, ప్రభాతవార్త :**

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రగతి నగర్ ప్రాంతానికి చెందిన ముత్యాల నరసింహ్ కుమరుడైన ముత్యాల సాయికృష్ణ (29) ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేసేవాడు. అయితే గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మానసికంగా కృంగిపోయిన సాయికృష్ణ గురవారం ఉదయం 10:30గంటల ప్రాంతంలో ప్రగతినగర్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



జర్నలిస్ట్ వీరన్నకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

## జర్నలిస్ట్ వీరన్న కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే

**ధర్నాచౌక్, ఆగస్ట్ 17, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్ మద్దినేని వీరన్న కుటుంబానికి అండగా ఉంటామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో పాటు పలువురు నాయకులు హామీ ఇచ్చారు. గురువారం రాంనగర్‌లోని రాజ్ ఫంక్షన్ హాల్ నందు ముషీరాబాద్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్, వీరన్న మిత్ర బృందం ఆధ్వర్యంలో వీరన్న సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల సేవలు కీలకమైనవని కొనియాడారు. వీరన్న కుటుంబానికి తనవంతు ఆర్థిక సాయంగా యాభైవేలు ఇస్తానని తెలిపారు. అదేవిధంగా గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ సీఎండీ సయ్యద్ ఇమామ్ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందచేయగా, తెలంగాణ జనసమితి గ్రేటర్ అధ్యక్షులు ఎం.నర్సయ్య వీరన్న కుమారుడు ధనుష్ కాలేజీఫీజు యాభైవేలు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. కార్మికనేత, మాజీ కార్పొరేటర్, నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరెడ్డి రూ. 20 వేల అందచేసి, వీరన్న కుమారుడు భవిష్యత్తులో విదేశాలలో ఉన్నత చదువులు చదవాలని, దానికై అయ్యే ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీ సీనియర్ నాయకులు తుమ్మల ప్రఫుల్ రామిరెడ్డి, పద్మజారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆమ్‌ద్మీ పార్టీ కన్వీనర్ డాక్టర్ సుధాకర్, భోలక్‌పూర్ బీఆర్ఎస్ నాయకులు బింగి నవీన్, ముషీరాబాద్ నేత శివముదిరాజ్, అడిక్‌మెట్ నేత కొండపల్లి మాధవ్, బీఆర్ఎస్ కవాడిగూడ నాయకులు వీరన్న కుటుంబానికి తమవంతు ఆర్థిక సాయం అందించారు. అనంతరం బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు, కే.గోవర్ధన్, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ అధ్యక్షులు వి.సంధ్య, ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, అనూరాధ, బీఆర్ఎస్ నేతలు సిరిగిరి శ్యాం, నేత శ్రీనివాస్, యశ్‌పాల్, ముచ్చకుర్తి ప్రభాకర్, టీయూడబ్ల్యూజె గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు యోగి తదితరులు తమ సంతాప సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్.వీరారెడ్డి, ప్రధానకార్యదర్శి ఏ.నర్సింగ్‌రావు, కోశాధికారి పి.నాగవాణి, నాయకులు కనకరాజు, జహంగీర్, నర్సింహ, సతీష్, శివకుమార్, అఖిలేష్, జీవన్‌రెడ్డి, కే.వెంకటేశ్వర్లు, రవికిరణ్, వేణు, వీరన్న సోదరుడు గుట్టయ్య, కుమారుడు ధనుష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 4.25 లక్షల ఆర్థిక సాయాన్ని వీరన్న కుటుంబసభ్యులకు అందచేశారు.

## కృష్ణారావు మృతికి సంతాపం తెలిపిన జర్నలిస్టు సంఘాలు

**సైఫాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్టు, రాజకీయ విశ్లేషకుడు సిహెచ్ విఎం కృష్ణారావు మృతిపట్ల పలు జర్నలిస్టు సంఘాలు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశాయి. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపాయి. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) జాతీయ కార్యదర్శి పులివలుపుల ఆనందం, హెచ్‌యూజె అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ్‌కుమార్, జగదీష్ తదితరులు సంతాపం తెలియజేస్తూ ఆయన సుదీర్ఘకాలంగా మీడియాలో పనిచేస్తూ బాబాయిగా పేరు గడించారని కొనియాడారు. పలు పత్రికలలో పనిచేసి విశేషమైన సేవలు అందించిన కృష్ణారావును ఎవరూ మరువలేరని వారన్నారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**నార్సింగి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కారణంగా నేడు ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని హిమాయత్ సాగర్ ఎఇ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ గంధంగూడ సబ్‌స్టేషన్ పరిదిలోని కేకే-1,2, ఫీల్‌గుడ్‌హోమ్స్, గంధంగూడ, సాయిబాలాజీ నగర్ ప్రాంతాలలో 10.గంటల నుంచి ఒంటి గంట వరకు, అలాగే 33/11 కేవీ ఇబ్రహీంబాగ్ సబ్‌స్టేషన్ పరిధిలోని హీరానగర్, సన్‌సిటీ మేయిన్ రోడ్డు, సివైఆర్ కన్వెన్షన్, భాగ్యనగర్ ఓల్డ్ కాలనీ, కపిల్ నగర్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2.గంటల నుంచి రాత్రి 6.గంటల వరకు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని, ఇందుకు వినియోగదారులంతా సహకరించాలని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

## అమాయక ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**అఫ్జల్‌గంజ్, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తుందని గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండు యాదవ్ ఆరోపించారు. గోల్కొండ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ బిస్వా, శశికళకృష్ణ, బిజెపి నాయకులు కృష్ణ అనిల్‌కుమార్, చంద్రశేఖర్, బంగారు సుధీర్‌కుమార్ బిజెపి కార్యకర్తలు పెద్దఎత్తున్న తరలివెళ్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం హైదరాబాద్ ఆర్‌డిఓను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డబుల్‌బెడ్ రూమ్ పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అర్హులైనవారందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందచేయా లన్నారు. డబుల్ బెడ్ ఇండ్ల పై తగ్గేదేలేదు. కెసిఆర్‌కు ఓటు వేసేదిలేదని నినాదాలు చేశారు.ముందు జాగ్రత్త చర్యగా బేగంబజార్ పోలీసులు బందో బస్తును ఏర్పాటు చేశారు.


**ప్రకటన**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చే హైదరాబాదులోని SEIAA (స్టేట్ లెవెల్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటీ) ఆర్డర్ నెం. SEIAA/TS/OL/RRD-1063/2023. రంగారెడ్డి జిల్లా నానకరామ్ గూడ గ్రామంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నందు సర్వేనెం. 115/1లో SIFY Technologies Limited వారికి డాటా నెట్వర్కింగ్ బిల్డింగ్ నిర్మించుటకుగాను పర్యావరణ అనుమతిని మంజూరు చేయడమైనది.

సదరు పర్యావరణ క్లియరెన్స్ ప్రతిని తెలంగాణా కాలుష్య నియంత్రణ మండలి వద్ద మరియు SEIAA వెబ్ సైట్ http://tspcb.cgg.gov.in నందు క్లియరెన్స్ లెటర్ యొక్క ప్రతులు అందుబాటులో ఉన్నాయి.

M/s.Sift Technology Limited



**IN THE COURT OF THE HON'BLE, I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT : HYDERABAD.**
**S.O.P. No. 76 OF 2023**

Between:
**Kishan Lal Agarwal & others ....Petitioners**
And
**1. Union Bank of India,**
Nampally branch, Hyderabad.
Telangana State.
**2. All Concerned ...Respondent No. 1 & 2**

**NOTICE**

To,
All Concerned
Take notice that my clients Kishan Lal Agarwal and others has filed the above Succession O.P. seeking to grant Succession certificate in their favour in respect of the schedule property i.e., The amount is lying in Union Bank of India vide A/c No. 037810011013208, Nampally branch, Rs. 43,810/-, which is on the name of wife of Petitioner No. 1,Late Kamala Agarwal died on 26.05.2023 and Mother of petitioner No.2 to 4, against you in General and the above case is posted on 21.09.2023, if anyone has any objections may appear on 21.09.2023 at 10.30 am before the Hon'ble I Senior Civil Judge, City Civil Court at Hyderabad with material evidence by person or through counsel, else the matter will be heard as per law.

(BY THE ORDER OF THE COURT)
**ABHISHEK AGARWAL**
**Advocate**
# Flat No. 503, Kalika Nilayam, Advocates Colony, Gagan Mahal, Beside Legend Gulati, Domalguda, Himayathnagar, Hyderabad-29.
**Cell: 9000111106**



**IN THE COURT OF THE HON'BLE, Ist ADDL DISTRICT JUDGE AT : BHONGIR, YADADRI BHUVANAGIRI DISTRICT**
**O.S. No. 93 OF 2017**

Between:
**Dr. Komineni Vijaya Lakshmi**
and another Rep by their GPA Holder
**Sri. Chinthala Ramesh ....Plaintiffs**
AND
**Sri. Mallela Vijaya Kumar and others ...Defendants**

To,
**M. Sushant**
S/o M. Satyanarayana,
R/o Secunderabad, Hyderabad-500017.
**(Defendant No.16)**
**Madugula Chandra Reddy,**
S/o Madugula Narasimha Reddy,
R/o H.No.12-13/1, Old Village Peerzadiguda, Near Gram Panchayath Medipalli, Ghatkesar Mandal, Ranga Reddy District-500098.
**(Defendant No.18)**
**Lingala Sreekar Reddy,**
S/o Lingala Narender Reddy,
R/o H.No.4-71/1/1, Budda Nagar, Peerzadiguda, Boduppal, Ranga Reddy District-500092.
**(Defendant No.19)**
Whereas the plaintiffs in the above mentioned suit has filed Amended copy of Plaint **(Fair Copy of Plaint).** The Hon'ble Court was pleased to order notice on defendant Nos.16, 18 and 19 in the above mentioned Suit. The above mentioned suit O.S.No.93 of 2017 posted to 28.08.2023, for your Defence/Counter if any at 10.30 A.M. on the above said date before the above mentioned Hon'ble Court, failing which the above suit will be heard and determined ex-parte.

(BY ORDER OF THE COURT)
**V. RAJENDRAN**
**Advocate**
H.No.30-1607/1, Surya Nagar Enclave, R.K.Puram, P.O., Secunderabad-56
**Cell No.9246334516**




19వ తేదీన ప్రారంభం కానున్న అశోక్‌నగర్ నుంచి వివిఎస్‌టి వరకు వెళ్లే స్టీల్ బ్రిడ్జికి నాయని నర్సింహారెడ్డిగా నామకరణం చేయనున్నారు


**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
GHMC
**EE-డివిజన్-15, (SBZ), GHMC**
**నిట్ నం.18/EE/Divn-15/SBZ/GHMC/2023-24, తేది: 16.08.2023.** పని పేరు: సివిల్ పని వగైరా-సర్కిల్-15, సికింద్రాబాద్ జోన్, GHMC. మొత్తం టెండర్ సొమ్ము: రూ.36.00 లక్షలు. క్ర.సం.1 మరియు 9. ప్రారంభ తేది: 17.08.2023 మ.3.00 గం. నుండి. బిడ్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 21.08.2023 మ.3.00 గం. వద్ద. ఎస్. శ్రీనివాస్, EE, సర్కిల్-15, ముషీరాబాద్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్ నం: 9704456422. సంబంధిత EE చిరునామా: డివిజన్-15, SBZ, GHMC, ఆబిడ్స్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తరపున, డివిజన్-15, SBZ, GHMC
**DIPR.No.5472-PP/CL/Advt/1/2023-24, తేది: 17.08.2023**



**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, శేరిలింగంపల్లి, సర్కిల్-20, SLP, జోన్, GHMC
GHMC
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
**నిట్ నం.29/EE/CIR-20/SLPZ/GHMC/1-6/2023-24 తేది: 17.08.2023**
నిట్ నం: పైన పేర్కొన్నది. పని రకం: సివిల్ పనులు. అంచనా మొత్తం (రూ.లక్షలలో): 187.40. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 19.08.2023 మ.02.30 గం. 26.08.2023 మ.2.30 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: EE, CIR-20, SLPZ, GHMC. 9849906745. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-20, GHMC
**DIPR.No.5460-PP/CL/Advt/1/2023-24, తేది: 17.08.2023**

# కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి : మంత్రి హరీశ్‌రావు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు తదితరులు

తుర్కయాంజాల్, ఆగస్టు 17 ప్రభాతవార్త : కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని, గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో కార్యక్రమాలను కేసీఆర్ ప్రభుత్వం చేసి చూపిందని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇబ్రహీంపట్నంలో రూ.73.20కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అబ్దుల్లాపూర్ మెట్‌లో తహసీల్దార్ ఆఫీసు, తుర్కయంజాల్‌లో హెచ్ఎండబ్ల్యూఎస్ వాటర్ ట్యాంక్, తుర్కయంజాల్-నాదర్‌గుల్ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం బొంగులూరిలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రైతులకు 3 గంటల కరెంట్ కావాలని కాంగ్రెస్... బోర్లకు కరెంట్ మీటర్లు బిగించాలని బీజేపీ చూస్తోందన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను ప్రజలు దూరం పెట్టాలని, ప్రజల కోసం పాటుపడే నాయకులనే గుర్తించాలని అన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, రైతులకు రూ.లక్షలోపు రుణాలమాఫీ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతోపాటు త్వరలో గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షలు ఇస్తున్నామని తెలిపారు. మహేశ్వరంలో ఉస్మానియా తరహాలో పెద్ద ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. అనంతరం మంత్రి సబిత మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు, రైతులకు 24గంటల విద్యుత్ అందిస్తున్నామన్నారు. తర్వాత ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సహకారంతో మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలు మరమ్మతులు చేశామని, చెరువులన్నీ నీటితో కళకళలాడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరీష్, ఆర్డీఓ అనంతరెడ్డి, ఎమ్మార్వో అశోక్‌రెడ్డి, ఎంపిపి బూర రేఖ, జడ్పీటిసి బింగి దాసు, డిసిసిబి వైస్‌చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి (బంటి), రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తుల వెంకటరామరెడ్డి, ఏనుగు ఆనందరెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, ఎంపీపీ కృపేష్, బల్‌దేవ్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్‌నాయక్, వేముల అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, నారని కవిత శేఖర్‌గౌడ్, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, తాళ్లపెల్లి సంగీత మోహన్ గుప్తా, రొక్కం అనితచంద్రశేఖర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనవిజయానందరెడ్డి, చెవుల దశరథం, మేతరి అశోక్, మేతరి శంకర్, జొన్నాడ సుదర్శన్‌రెడ్డి, తుమ్మలపల్లి వెంకటరెడ్డి, పోలిశెట్టి ప్రేమ్‌కుమార్, జొన్నాడ సుదర్శన్‌రెడ్డి, కొండ్రు వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి, వినోద్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి ఆలయంలో శ్రావణ మహోత్సవాలు

ఎల్.బి.నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త : ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈనెల 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 14వ తేదీ వరకు శ్రావణ మాస మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయం కమిటీ ప్రతినిధులు తెలిపారు. మహోత్సవంలో భాగంగా ప్రతిరోజు దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అర్చనలు, హోమాలు, అభిషేకాలు, శ్రావణమాస పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## అర్హులకు డబుల్ బెడ్‌రూమ్‌ల ఇవ్వాలని బిజెపి నాయకుల నిరసన దీక్షలు



డబుల్ బెడ్‌రూమ్ దీక్ష పోస్టర్ విడుదల చేస్తున్న బిజెపి కార్పొరేటర్లు

ఉప్పల్, ఆగస్టు 17 ప్రభాతవార్త : రాష్ట్రంలో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద 48గంటల నిరసన దీక్ష చేపడుతున్నట్లు రామంతాపూర్, హబ్సిగూడడివిజన్ కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావ్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రామంతాపూర్‌లో 48గంటలపాటు నిరసనదీక్ష చేపడుతున్నామని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తామని మోసం చేస్తుందని, కేంద్రం నిధులు ఇచ్చినా ఇళ్లు నిర్మించకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రాజకీయప్రమేయం లేకుండా అర్హులందరికి ఇళ్లు కేటాయించాలని, దీనిపై బిజెపి ఆందోళన తీవ్రతరం చేస్తుందన్నారు. బిజెపి నియోజకవర్గం అనుబంధ కమిటి సభ్యులు, ఇతర నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, డివిజన్ కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, నారాయణదాసు, చెల్లోజు ఎల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలి : ఆజం అలీ



సమావేశంలో ప్రసంగిస్తున్న ఆజం అలీ, చిత్రంలో నక్క అమరేందర్‌గౌడ్

మలక్‌పేట, ఆగస్టు 17 ప్రభాతవార్త : విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మలక్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీ పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేటలోని లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్‌లో ఛైర్మన్ నక్క అమరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు అంకిత భావంతో క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఛైర్మన్ అమరేందర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వారు బహుమతులు అందజేసారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నగర వ్యవసాయ మార్కెట్ ఛైర్‌పర్సన్ అనితానాయక్, డైరెక్టర్లు యాదగిరి, నరేష్, నాయకులు వంజరి ప్రవీణ్‌కుమార్, పగిళ్ల నర్సింగ్, టిన్నుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, ఆగస్టు 17 ప్రభాతవార్త : మూసారాంబాగ్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని మూసారాంబాగ్‌లో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తూ ప్రజల అభ్యున్నతికోసం కృషి చేస్తున్నామన్నారు. స్థానికంగా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామన్నారు. డివిజన్‌లో నిత్యం వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు. డివిజన్‌లో దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైట్ ఇంజనీర్ ఏడుకొండలు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన పోలీసుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా : రాచకొండ సిపి చౌహాన్



అనారోగ్యంతో చనిపోయిన పోలీసుల కుటుంబ సభ్యులకు చెక్కులను అందిస్తున్న రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్..

నేరెడ్‌మెట్, ఆగస్టు 17 ప్రభాతవార్త : రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్టేషన్ల పరిధిలో పనిచేస్తూ అనారోగ్య కారణాల వల్ల చనిపోయిన పోలీసుల కుటుంబాలకు గురువారం ఆర్థిక సహాయం అందించినట్లు రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్ పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఉప్పల్ ట్రాఫిక్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న ఎస్. లక్ష్మారెడ్డి కుటుంబానికి భద్రత నుండి రూ. 7,74,793లను (భార్య లావణ్యకు రూ. 2 లక్షలు, కూతురు వైష్ణవికి రూ. 2 లక్షలు), భువనగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న భాస్కర్‌రావు కుటుంబానికి (భార్య శోభారాణికి రూ. 5,77,058, కూతురు చరిస్మాకు రూ. 2లక్షలు) అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా వారికి పెన్షన్, ఉద్యోగం త్వరగా వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసిపి అడ్మిన్ ఇందిర, అదనపు డీసిపి అడ్మిన్ శ్రీనివాస్‌రెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు భద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ డబుల్‌బెడ్ రూం ఇళ్లను కేటాయించాలి : బిజెపి నాయకులు



ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

హయత్‌నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే డబుల్‌బెడ్‌రూంలను మంజూరు చేయాలని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామరంగారెడ్డి, హయత్‌నగర్, మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను పేదలకు కేటాయించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం హయత్‌నగర్‌లోని తహశీల్దార్ కార్యాలయం ముందు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా ప్రభుత్వం ఆయా పథకాల పేర్లు చెబుతూ పేదలను వంచిస్తోందన్నారు. నిర్మాణం పూర్తిచేసిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పేదలకు ఇవ్వడం లేదని, రేషన్ కార్డులను మంజూరు చేయడం లేదని, పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. 49వేల దరకాస్తులు రిజిస్ట్రరయితే... అందులో పది శాతం కూడా నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. ఇక పూర్తయిన వాటిలో అధికార పార్టీ నాయకుల అనుచర వర్గానికే ఇళ్లను కేటాయిస్తున్నారని మండిపడ్డారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులకు మాత్రమే డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. నగరంలో వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూములను వేలంవేసి వచ్చిన డబ్బుతో పెద్దపెద్ద భవనాలు కడుతున్నారని విమర్శించారు. కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గద్దె దింపడానికి ప్రజలంతా సిద్దంగా ఉన్నారని తెలిపారు.

## త్రాగునీటి లో ప్రెషర్ సమస్యలు తలెత్తకుండా చర్యలు: కార్పొరేటర్ అరుణ



సిబ్బందికి సూచనలు చేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

సైదాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: త్రాగునీటి లో ప్రెషర్ సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. గాంధీనగర్‌లో వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన మరమ్మత్తు పనులు పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్, రహీం, ఖాదర్, రాజు, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, ఆగస్టు 17 ప్రభాతవార్త : ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని శుక్రవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ఎఇ కిరణ్‌కుమార్ తెలిపారు. ఉప్పల్ శాంతినగర్ ఫీడర్ పరిధిలోని శాంతినగర్, న్యూశాంతినగర్, ట్రైకలర్ అపార్ట్‌మెంట్, అదిత్య ఆసుపత్రి ప్రధాన రహదారిలో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అదేవిధంగా 11 కెవి విజయపురికాలనీ ఫీడర్ పరిధిలోని విజయపురి కాలనీ, హెచ్ఎండిఏ ఉప్పల్ భగాయత్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

## రూ.21.30 లక్షలతో సిసి రోడ్డు పనులు : ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ రజితారెడ్డి



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ రజితరెడ్డి

ఉప్పల్, ఆగస్టు 17 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ హనుమసాయినగర్ కాలనీలో రూ.21.30 లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్‌డివిజన్‌పరిధిలోని రామస్వామి పంక్షన్‌హాల్ రహదారిలో కొత్తగా సిసి రోడ్డుపనులు చేపడుతున్నామని తెలిపారు. ఎంతో కాలంగా పెండింగ్‌లోఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కందికంటి అశోక్‌కుమార్ గౌడ్, శామీర్‌పేట నరసింహారెడ్డి,పూజల ప్రభాకర్,వినోద్‌రెడ్డి, దేవిరెడ్డి, పి.రమేష్, హనుమసాయికాలనీ అధ్యక్షుడు కె.శ్రీను, మోహన్, బిఆర్ఎస్ నాయకులు వి.సంతోష్‌రెడ్డి, మస్కు సుధాకర్, పిల్లి నాగరాజు, గొరిగె ఐలేష్, జహంగీర్, స్థానిక నేతలు ప్రభాకర్‌రెడ్డి, మల్లేష్,కృష్ణారెడ్డి, నరిసంహా, అమరేందర్, రత్నాకర్‌రెడ్డి, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్‌బాగ్ సాయిబాబా ట్రస్టు ఆధ్వర్యంలో వాయన మహోత్సవ కార్యక్రమం..

నేరెడ్‌మెట్, ఆగస్టు 17 ప్రభాతవార్త: అధిక శ్రావణ మాసం సందర్భంగా గురువారం ఆనంద్‌బాగ్‌లోని సాయిబాబా ట్రస్టు భవనంలో వాయన మహోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్టు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అధిక మాసం సందర్భంగా భావానీ మాతకు ప్రత్యేకంగా అర్చన, లలిత సహస్ర పారాయణంతో పాటు కుంకుమార్చన, వాయనములు అందించినట్లు తెలిపారు. ఈ వాయన మహోత్సం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భావానీ మాతకు పూజలు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఆర్.ఎస్.మూర్తి, సామారావు, మనోహర్, నాగమురళి, మల్లికార్జున్, ఆలయ పూజారి సత్య పండిత్ పేర్కొన్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

ఎల్.బి.నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త : కొత్తపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొగ్గారం దయానంద్ గుప్తా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా దయానంద్‌గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా సిఐటియు ప్రధానకార్యదర్శి ఎం.చంద్రమోహన్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు పని దొరకకపోవడంతో పిల్లలను చదివించడం భారంగా మారిందన్నారు. ప్రబుత్వ పాఠశాలల్లో కార్మిక పిల్లలు చదువుకోవడం కోసం నోట్‌బుక్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే.రాములు, జి.మనోహర్, సిఐటియు సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, సర్కిల్ సిపిఎం పార్టీ కార్యదర్శి సిహెచ్.వెంకన్న పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి : శ్రీరాములు

ఎల్.బి.నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములుయాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమ సమయంలో సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ సరూర్‌నగర్ మండల రెవెన్యూ కార్యాలయం ముందు గురువారం బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లయిన డబుల్ బెడ్ రూమ్స్, ఫించన్లు, నిరుద్యోగభృతి ఇవ్వలేదని మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో కారెక్కినా మంత్రి సబిత నియోజకవర్గానికి నిధులు తీసుకురాలేక పోయారన్నారు. అభివృద్ధి పనులను పక్కనపెట్టి కక్ష రాజకీయాలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో డ్డి, ఆర్కేపురం కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, బిజెపి నాయకులు ధీరజ్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, పిట్ట ఉపేందర్‌రెడ్డి, బాణాల ప్రవీణ్, సిద్దూముదిరాజ్, ముంతా రాములు, బీజేపీ, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## శివసాయినగర్‌లో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

సరూర్‌నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: మీర్‌పేట్ శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత లక్ష్మీ గణపతి దేవాలయంలో శ్రీ గాయత్రీ సేవాసంఘం ఆధ్వర్యంలో నిత్య సహస్రనామ కుంకుమార్చన పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పవిత్ర నిజశ్రావణ మాస పాడ్యమి మొదలు అమావాస్యవరకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో గురువారం వేద పండితులు లక్ష్మీ నర్సింహ శాస్త్రి, లక్ష్మీ గణపతిరావులు మహిళలతో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకట కృష్ణారావు, వెంకటరమణ, కోశాధికారి శివరామప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుంది : గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్‌రాస్



కాప్రా చెరువును సందర్శించిన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్

కుషాయిగూడ, ఆగస్టు 17 ప్రభాతవార్త : చిత్తశుద్ధితో పనిచేసే వారికి గౌరవము యధావిధిగా లభిస్తుందని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాసి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా చెరువును సందర్శించిన సందర్భంలో పారిశుద్ధ కార్మికులకు ఆయన అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకతలో విధి నిర్వహణ చేసే వారికి గుర్తింపు తప్పకుండా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాపురా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందారెడ్డి శానిటేషన్ ఎస్ఎఫ్ఐ మంజులకు విధి నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించినందుకు రూ. 10 వేలు ఆర్థిక రివార్డు ప్రకటించి అందజేశారు.

## నిరు పేదలకు అండగా కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలు : ఎమ్మెల్యే మైనంపల్లి



లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి, ఆగస్టు 17 ప్రభాతవార్త : నిరు పేదలకు అండగా కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలు నిలుస్తాయని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 66 మందికి కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు ఆడపిల్లల పెళ్లిల్లు చేయాలంటే కష్టంగా మారిన ఈ సమయంలో సిఎం కెసిఆర్ కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ప్రవేశపెట్టి పేదల కుటుంబాల్లో వెలుగును నింపారని పేర్కొన్నారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ ఎమ్మార్వో సుధా, డిప్యూటీ ఎమ్మార్వో రేణుక, సంగీత, వినోద్, కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీత రాముయాదవ్, మీనాఉపేందర్‌రెడ్డి, జితేంద్రనాథ్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, బద్దం పరశురామ్‌రెడ్డి, జిఎన్‌వి సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, రాముయాదవ్, గుండా నిరంజన్, ఉపేందర్‌రెడ్డి, బాబు, సత్యనారాయణ, సురేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్‌లో... ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండిసి నాలా స్లాబ్ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో డీఈ లౌక్యా, ఏ ఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, కాలనీవాసులు ప్రభాకర్‌గౌడ్, మురళీధర్‌రావు, వెంకటేశ్వర రెడ్డి, సాల్మన్‌రాజ్ పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్ ఇళ్ళను, నిరుద్యోగ భృతిని ఇవ్వాలి : అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న అందెల తదితరులు

సరూర్‌నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేసి నిరుద్యోగులకు భృతిని ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఎన్నికలకు ముందు కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ గురువారం రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన శ్రీరాములు యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో కెసిఆర్ విఫలయ్యాయరని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలకు పైగా అవుతున్నా పేదలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళ హామీని, నిరుద్యోగులకు భృతి హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. యూట్యూబర్ బావజీర్ హత్య, మీర్‌పేట్‌లో దళిత మహిళను పోలీసులు చితకబాదిన ఉదంతాలపై మంత్రి సబితారెడ్డి స్పందించకపోవడాన్ని ఆయన విమర్శించారు. ఈ ధర్నాలో రాష్ట్ర నాయకుడు కదారి జంగయ్య యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వెంకటేశ్, పెత్తుల్ల పుల్లారెడ్డి, రామిడి శూరకర్ణారెడ్డి, జోరల ప్రభాకర్, కొంతం లక్ష్మారెడ్డి, ఎండి నయీం, నవారు శ్రీనివాస్‌రెడ్డి, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, మహేందర్, ధనలక్ష్మిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బండ్లగూడ సొసైటీలో 108 మంది రైతులకు రుణమాఫీ : ఛైర్మన్ పెంటారెడ్డి



రుణమాఫీ వివరాలు వెల్లడిస్తున్న బండ్లగూడ సొసైటీ ఛైర్మన్ పెంటారెడ్డి

సరూర్‌నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ కేంద్రంగా పని చేస్తున్న బండ్లగూడ ఖాల్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి రూ.లక్ష లోపు రుణం తీసుకున్న రైతుల్లో 108 మందికి మొత్తం రూ.53.38లక్షల రుణమాఫీ జరిగిందని సంఘం ఛైర్మన్, రంగారెడ్డి (హైదరాబాద్) డిసిసి మాజీ ఛైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి వెల్లడించారు. బాలాపూర్‌లోని సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన రుణమాఫీకి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 డిసెంబర్ నాటికి రూ.లక్ష లోపు రుణ గ్రహీతలుగా ఉన్న 149 మంది రైతులకు రుణమాఫీ కోసం లెటర్ పంపడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మొదటి విడత కింద 15 మందికి, 2వ విడత కింద 43 మందికి, 3వ విడత కింద 50 మందికి కలిపి మొత్తం రూ.53,37,937లు రుణమాఫీ అయ్యాయని వివరించారు. ఇంకా 41 మందికి రుణమాఫీ రావాల్సి ఉందని ఈ విషయమై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఛైర్మన్ వెల్లడించారు. రుణమాఫీ అయిన వారు మళ్ళీ రుణాలు తీసుకోవడానికి అర్హులేనని అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ ఎన్ను శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎర్ర జైహింద్, సిబ్బంది రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల సంక్షేమమే బిఆర్ఎస్ ధ్యేయం

ఎల్.బి.నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఆడపిల్లల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా సిఎం కేసీఆర్ నాయకత్వంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉప్పల ఫౌండేషన్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదింటి వధువులకు గురువారం నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్‌కి చెందిన శిరీష, బాలానగర్‌కి చెందిన కాసం శ్రీలత వివాహం కోసం అవసరమైన పుస్తె, మెట్టెలను ఉప్పల ఫౌండేషన్ కో ఛైర్‌పర్సన్ ఉప్పల స్వప్న విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాల నేపథ్యంలో తెలంగాణ ఆడబిడ్డలను తోబుట్టువులుగా చూసుకుంటు ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో వధువుల కుటుంబ సభ్యులు భావన, సత్యనారాయణగుప్తా, యాదగిరిగుప్తా, శైలందర్‌యాదవ్, అశ్విన్, వీరేశంగుప్తా, బాలాజీ, గర్నెపల్లె సంధ్యాగుప్త తదితరులు పాల్గొన్నారు.